# 6 - అపాం భేషజ సూక్తము (జలచికిత్స)

**ఋషి సింధు ద్వీపుడు**

**దేవత అపాన్నపాత్, సోమ మరియు ఆపః దేవత**

**ఛందస్సు గాయత్రి, 4 పురస్తాద్ బృహతి**

ఈ సూక్తము యొక్క దేవత ఆపః సాధారణముగా ఆపః అనగా జలము అని అర్థము. కాని దాని లోతులకు వెళ్ళి అర్థము చేసుకొనవలసి వచ్చినప్పుడు దానిని కేవలము జలము అని అనుకుంటే మంత్రము యొక్క అర్థము సిద్ధించదు ఏలననగా – ఆపః మనస్సుతో సమానమైన వేగముతో ప్రవహించలేదు. 'ఆపోవై సర్వ దేవత' అనే సూత్రముతో కూడా ఈ భావమే ప్రకటించబడినది. మనుస్మృతి 1.7 ఆధారముగా ఈశ్వరుడు అన్నిటికంటే మొదట ఆపః తత్వమును రచించాడు. ఆపః అంటే జలము అయితే దానికి ముందు వాయువు మరియు అగ్ని యొక్క ఉత్పత్తి ఆవశ్యకము లేనియెడల జలమును స్తుతించుట అసంభవము. అందువలన ఆపః అనగా జలము అని అర్థము వచ్చినప్పటికి పండితులు దీనిని సృష్టిలోని మూలతత్వము యొక్క క్రియాశీలమైన స్థితిగా భావించారు. అఖండ బ్రహ్మ యొక్క సంకల్పముతో మూలతత్వము యొక్క క్రియాశీలమైన స్వరూపము ముందుగా ప్రకటింపబడుతుంది. దీనితోనే పదార్థ నిర్మాణం ప్రారంభమవుతుంది. భౌతిక శాస్త్రవేత్తలు అలాంటి ఒక తత్వము ఎపుడు ప్రవహిస్తుందనే పరికల్పన చేస్తారు. ఆపః యొక్క ఈ స్వరూపమును మంత్రార్థము అర్థము చేసుకునేటప్పుడు గుర్తుపెట్టుకొనుట మంచిది.

**26. షం నో దేవీరభిష్ట్య ఆపో భవన్తు పీతయే ।**
**షం యో రభిః స్రవంతు నః ॥ ॥ 1 ॥**

దైవీగుణాలు కలిగిన నీరు మా అందరికీ అన్నివిధాలా కళ్యాణ కరమైనది, ప్రసన్నదాయకమైనది అగుగాక! మా కోరికలను తీర్చి ఆరోగ్యాన్ని ప్రసాదించుగాక!

**27. అప్సు మే సోమో అబ్రవీదన్తర్విశ్వాని భేషజా ।**
**అగ్నిం చ విశ్వశంభువం ॥ ॥ 2 ॥**

దివ్యజలం అన్నివిధాలా ఓషధ గుణాలు కలిగివుంటుందని సోమదేవుడు ఉపదేశిస్తున్నాడు. అందులో కళ్యాణకరమైన అగ్ని కూడా ఉంటుంది.

**28. ఆపః పృణీత భేషజం వరూథం తన్వే మమ ।**
**జ్యోక్ చ సూర్యం దృశే ॥ ॥ 3 ॥**

సూర్యుడ్ని దీర్ఘకాలం వరకు దర్శింతుము గాక! అనగా దీర్ఘజీవనము పొందెదము గాక! హే ఆపః! శరీరానికి ఆరోగ్యకరమైన దివ్య ఓషధులను ప్రసాదించు.

**29. షం న ఆపో ధన్వన్యాః శము సంత్వనూప్యాః ।**
**షం నః ఖనిత్రిమా ఆపః శము యాః**
**కుంభ ఆభృతాః శివా నః సంతు వార్షికీః ॥ ॥ 4 ॥**

ఎడారుల్లోని జలం మాకు కళ్యాణకరమగుగాక! నీటిమయమైన ప్రదేశంలోని జలం మాకు సుఖాన్ని ప్రసాదించుగాక! భూమిని తవ్వి తీసిన బావులలోని నీరు మాకు సుఖప్రదమగుగాక! పాత్రలలోని నీరు మాకు శాంతినిచ్చు గాక! వర్షపు నీరు మా జీవితాలలో సుఖశాంతులను వర్షించుగాక!